క్లుప్తంగా

వందశాతం పన్నులు వసూలు చేయాలి

బొల్లారం కమిషనర్ రాజేంద్రకుమార్



మాట్లాడుతున్న కమిషనర్ రాజేంద్రకుమార్

జిన్నారం(పటాన్‌చెరు): వాణిజ్య, గృహ సముదాయాలకు సంబంధించిన పన్నులను వంద శాతం వసూలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బొల్లారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ సూచించారు. పన్నుల వసూలుకు ఆయాశాఖల అధికారులతో గురువారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశంఏర్పాటు చేశారు. పన్నులను వసూలు చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

'రేవంత్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య'



జిన్నారం(పటాన్‌చెరు): దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అనుచరులు దాడి చేయటం హేయమైన చర్యనని ఎంపీపీ రవీందర్‌గౌడ్ అన్నారు. దాడిని ఖండిస్తూ వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మను గురువారం జిన్నారంలో కాంగ్రెస్ నేతలు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు జనాభాయి, రవి, మహేందర్‌రెడ్డి, జింకల మధు, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

జిన్నారం(పటాన్‌చెరు): మంగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆంజనేయులు మృతి చెందటంతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రూ.15వేల ఆర్థిక సాయం ప్రకటించారు. దీన్ని ఉపసర్పంచ్ నాగరాజు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

గుమ్మడిదల

బీఆర్ఎస్ నేత వెంకటయ్య గురువారం మృతి చెందడంతో చిట్కుల్ సర్పం చ్ నీలం మధు రూ.10వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన నగదును నీలం మధు యువసేన నాయకులు గ్యారాల మల్లేశ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి



మాట్లాడుతున్న తులసీరాం రాథోడ్

జహీరాబాద్ టౌన్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుర్రం చెన్న కేశవరెడ్డిని గెలిపించాలని పీఆర్‌టీయూ నాయకులు టీచర్లను కోరారు. గురువారం చిరాగ్‌పల్లి, రంజోల్, మొగుడంపల్లి విద్యాసంస్థల్లో వారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశాల్లో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్‌లు మాట్లాడుతూ పీఆర్‌టీయూ అభ్యర్థి చెన్న కేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తులసీరాం రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రత్నయ్య, నాగిశెట్టి, విఠల్, చిట్టిబాబు, సురేందర్, దేవీసింగ్, అనిత, రేణుక దేవి, ఐజాక్‌పాల్గొన్నారు.

చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న కాటా సుధా శ్రీనివాస్ గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని బొంబాయి కాలనీలో బుధవారం రాత్రి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శాంతమ్మ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరుస్తున్నామన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహీన్‌గౌడ్, పీటర్, నవీన్, స్వామ్రాట్‌లు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలపై కమిషనర్‌కు ఫిర్యాదు

జహీరాబాద్ టౌన్: తమ కాలనీలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని పట్టణంలోని మహీంద్ర కాలనీ(ఫేస్ 2) ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

గ్యాస్ ధరలను తగ్గించాలని ధర్నా



కోహీర్(జహీరాబాద్): ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో ధర్నా

కోహీర్(జహీరాబాద్): కోహీర్ పట్టణంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో మహిళలు నిరసన ప్రదర్శన చేశారు. మిషన్ కంపౌండ్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సిములు యాదవ్, సర్పంచులు రవికిరణ్, రాజశేఖర్, రమేష్, నర్సయ్య, కృష్ణ, సంగారెడ్డి, ఎంపీటీసీ అనిత, నాయకులు సుభాష్‌రెడ్డి, ఎస్‌కే జావేద్, కలీం, ఫిరదోస్, సంపత్‌కుమార్, అస్లమ్ బాబీ, శంకర్ తదితరులు ఉన్నారు.

పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

పటాన్‌చెరు: పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరలు పెంచి మహిళలను, పేదలను, మధ్య తరగతి వారిపై మోయలేని భారం మోపడం దారుణమని సీఐటీయూ జిల్లా కోశాధికారి నాయిని నర్సింహారెడ్డి విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలంటు పటాన్ చెరు జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీధర్, మని రాజు, వెంకటేశ్వరరావు, నాయుడు, రామ్‌చందర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పి. వినోద డిమాండ్ చేశారు. వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిలిండర్‌పై రూ.50, కమర్షియల్ సిలిండర్‌పై రూ.350 తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాదిక్‌అలీ, యాకుబ్, పూలమ్మ, లక్ష్మి, అనసూజ, రమేష్, రాధిక, రాజమ్మ, రజియాబేగం, సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఎంపీపీ శైలజా శివశంకర్ కేంద్ర ప్రభుత్వంను కోరారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడంతో వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు.



పటాన్‌చెరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



సదాశివపేట(సంగారెడ్డి): దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ నాయకులు



పటాన్‌చెరు టౌన్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం



మాట్లాడుతున్న యాదమ్మ

పటాన్‌చెరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సన్నాహక సమావేశాన్ని పటాన్‌చెరు పట్టణంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించారు. మూడు రోజుల పాటు పటాన్‌చెరు పట్టణంలో మహిళా దినోత్సవ సంబురాలు నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులతో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సంవత్సరం మూడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. 3వ తేదీ శుక్రవారం ఉదయం9 గంటలకు మైత్రి మైదానంలో క్రీడా పోటీలు, 6వ తేదీ సోమవారం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వేలాది మంది మహిళలను భాగస్వామ్యం చేస్తూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీలు ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేశ్, మెట్టు రమాదేవి కుమారి యాదవ్, ఆయా మండలాల మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పుష్ప నగేశ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేశ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన బస్తీ దర్శన్ కార్యక్రమంలో స్థానికులు డ్రైనేజీ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామన్నారు. కాలనీలో పలుచోట్ల డ్రైనేజీ సమస్య ఉందని కాలనీవాసులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శేషరెడ్డి, సీనియర్ నాయకులు బూరుగడ్డ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ముకుందా షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న యాంకర్ శ్రీముఖి

పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్

సంగారెడ్డి మున్సిపాలిటీ: పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 33వ వార్డులో రూ.35లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నవాత్ నాగరాజ్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, నాయకులు బొంగుల రవి, విజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



నమూనాలను పరిశీలిస్తున్న ఆర్ఎల్ఆర్ చైర్మన్ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ కవిత

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఆర్ఎల్ఆర్ విద్యాసంస్థల్లో గురువారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఆర్ఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ కవిత ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన 300 నమూనాలను వారు పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను చైర్మన్ అభినందించారు. ఉత్తమ నమూనాలను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ పేదల అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నిరుపేదల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌కి చెందిన 11మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ కుటుంబమిషన్ కేంద్రం ఏర్పాటు

జిన్నారం(పటాన్‌చెరు): నల్లవల్లి గ్రామంలో ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మహిళలకు కుట్టుమిషన్ కేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తన సొంత నిధులతో కుట్టుమిషన్లను మహిళలకు అందించినట్టు చెప్పారు. మహిళలు ఇలాంటి కుట్టుమిషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

◆ ఉపాధి హామీ కూలీలకు శీతల పానీయం పంపిణీ

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గురువారం నంది కంది ఉపసర్పంచ్ సునీల్ శీతల పానీయంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో వారికి మజా ఫ్రూట్ జ్యూస్‌లను పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా కూలీలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

◆ గోడపత్రిక విడుదల

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రమైన బర్దీపూర్ దత్తగిరి మహరాజ్ ఆశ్రమంలో దత్తగిరి రథయాత్ర గోడపత్రికను విడుదల చేశారు. గురువారం ఆశ్రమ పీఠాధిపతులు 108వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహరాజ్, డా.సిద్దేశ్వర్ స్వామి, టీపీసీసీ నాయకుడు నరోత్తం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, నర్సింగరావు, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

◆ సీసీ రోడ్డు పనులను వేగవంతం చేయాలి

నారాయణఖేడ్: సీసీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సూచించారు. మండలంలోని ర్యాకల్‌ను గురువారం సందర్శించి సీసీ రోడ్ల నిర్మాణం, నిర్మించే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో సీసీ రోడ్లు పెద్ద ఎత్తున మంజూరయ్యాయన్నారు. రహదారుల అభివృద్ధితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, సర్పంచ్ పట్లోళ్ల సుజాత ఉన్నారు.

◆ విజ్ఞానం పెంచుకోవాలి

నారాయణఖేడ్: కాలానుగుణంగా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఖేడ్ సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. ఖేడ్ మైనార్టీ బాలుర గురుకులంలో గురువారం జాతీయ సైన్స్‌డేను పురస్కరించుకొని వివిధ సైన్స్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ ఖాదర్, సైన్స్ టీచర్ రమేష్‌రెడ్డి, అఫ్రా సుల్తానా, రాజు, అజీజ్, రాములు పాల్గొన్నారు.

◆ మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మహనీయుల జీవితాలు నేటి తరాల వారికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకు నిర్వహించిన భూమి పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తన సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మయూరి రాజు గౌడ్, రామ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నరసింహా, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ రాజు గౌడ్, సీఐ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

◆ టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ పరామర్శ

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌కు చెందిన ఎంపీటీసీ సభ్యురాలు పడకంటి సంగమ్మ బుధవారం తెల్లవారు జామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న (టీఎస్ఎంఎస్ఐడీసీ) రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గురువారం సాయంత్రం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌ను అడిగి తెలుసుకున్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): రాజకీయాలకు అతీతంగా గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. జిన్నారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 41మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం జంగంపేట గ్రామంలో హెచ్ఎండీఏకు భూములను అందించిన రైతులకు పరిహారంగా 600గజాల చొప్పున సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, తహసీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తాం

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్(జహీరాబాద్): గ్రామాలలో రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి ముమ్మరంగా రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎన్ఆర్ఈజీఎస్) కోటి పదిలక్షల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిములు యాదవ్, సర్పంచ్ తారాబాయి, సుశీలబాయి, రవికిరణ్, రాజశేఖర్, నర్సయ్య, రమేష్, కృష్ణ, ఎంపీటీసీలు అనితసంపత్‌కుమార్, నాయకులు సుభాష్‌రెడ్డి, బాబీ, కలీమ్, ఎస్‌కే జావేద్ అన్వర్‌జావేద్, సంపత్‌కుమార్, ఫిరదోస్, గణేష్‌రెడ్డి, సందీప్, శంకర్, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి తోడ్పడే వారిని ఎన్నుకోండి

ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సాబేర్‌అలీ



మోడల్ పాఠశాలలో ప్రచారం చేస్తున్న సాబేర్ అలీ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, పాఠశాలల అభివృద్ధికి తోడ్పడే వారిని ఎన్నుకోవాలని, తమ అభ్యర్థి భుజంగరావును అధిక మెజార్టీతో గెలిపించాలని ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సాబేర్ అలీ ఉపాధ్యాయులను కోరారు. బొల్లారంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్, గుమ్మడిదల ప్రభుత్వ పాఠశాలల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావును గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. అనంతరం సాబేర్ అలీ మాట్లాడుతూ పాఠశాలల్లో సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వారు కరువయ్యారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భుజంగరావును గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి తను ముందు వరుసలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో రైతులకు నష్టాలు



ఎండిపోయిన చెరకు విత్తనాన్ని పరిశీలిస్తున్న ఆశప్ప

న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యుత్ కోతల వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ జన సమితి పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి మొగుడంపల్లి ఆశప్ప ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలోని పంట పొలాలను ఆయన సందర్శించారు. విద్యుత్ సరఫరాను గూర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు సాగు చేసుకున్న పంటలు ఎండిపోతున్నాయన్నారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు.

ఝరాసంగం(జహీరాబాద్): వ్యవసాయ సాగులో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలను పరిష్కరించాలని తెలంగాణ జనసమితి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మొగుడంపల్లి ఆశప్ప డిమాండ్ చేశారు. ఎల్గోయి గ్రామంలో చెరుకు విత్తనం విత్తుతున్న రైతులతో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు గోపాల్‌రెడ్డి, నర్సింలు యాదవ్, మక్బూల్, యూనిస్, ప్రేమ్‌కుమార్, వైద్యనాథ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను కలిసిన డీసీహెచ్ఓ



అందోలు ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో చర్చిస్తున్న డీసీహెచ్ఓ డాక్టర్ సంగారెడ్డి

జోగిపేట(అందోల్): డీసీహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి గురువారం అందోల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను కలిశారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని, మంత్రి హరీశ్‌రావు చేత ప్రారంభించేలా ఏర్పాట్లు చేయించాలని డాక్టర్ సంగారెడ్డి కోరారు. నియోజకవర్గ కేంద్రంలో డబుల్‌బెడ్రూం ప్రారంభోత్సవం, బస్తీ దవాఖానా వంటి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు మంత్రి రానున్నారని, అదే రోజున డయాలసిస్ సెంటర్‌ను కూడా ప్రారంభించుకుందామని ఎమ్మెల్యే తెలిపారన్నారు. పలు విషయాలను డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ రమేశ్‌లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



న్యాల్‌కల్(జహీరాబాద్): ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): మండల పరిధిలోని నందికంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎండి రయాన్, మండల విద్యాధికారిగా ఎస్ లోకేష్, ప్రధానోపాధ్యాయుడిగా జి.వినయ్ కుమార్, అటెండర్లుగా శ్రీధర్, శ్యాంసుందర్, పీఈటీలుగా సాయికిరణ్, టి.వినయ్‌కుమార్, రాందాస్, ఆదిత్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దండు అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో గురువారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా సిద్ధివినాయక్, హెచ్ఎంగా దివ్య, ఉపాధ్యాయులుగా మధు కిరణ్‌రెడ్డి, అజయ్, పావని, భాగ్యశ్రీ, స్రవంతి, క్రిష్ణ, అమేర్, ఐశ్వర్య, అఖిల, సోని వ్యవహరించారు.

రోడ్డు పక్కన విగ్రహం ఏర్పాటు చేయొద్దు



మాట్లాడుతున్న కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కొల్లూర్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని రోడ్డు పక్కన ఏర్పాటు చేయొద్దని కాంగ్రెస్ కౌన్సిలర్ మయూరి, మాజీ ఉపసర్పంచ్ రాజు గౌడ్ కోరారు. గురువారం కొల్లూరులో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజుల క్రితం తాము ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసినట్టు తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని తీసుకొచ్చి కొబ్బరికాయ కొట్టించారన్నారు. రోడ్డుపై విగ్రహం ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తాము తీసుకెళ్లినట్టు చెప్పారు. ఈ విషయంలో తమకు, బీఆర్ఎస్ నాయకులకు తీవ్ర వాగ్వివాదం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కలుగజేసుకొని అభివృద్ధికి ఇబ్బంది లేకుండా విగ్రహ ప్రతిష్ఠాపన చేసుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసి విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని వారు ఎమ్మెల్యేకు సూచించినట్లు తెలిపారు. కౌన్సిలర్ రామ్ నాయక్‌పాల్గొన్నారు.